## బాపట్ల జిల్లా కేంద్రంగా బాపట్ల ప్రాంతం అందరికీ ఆమోదయోగ్యం... ఆంద్రేయ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 14**

బాపట్ల జిల్లా కేంద్రంగా ఇప్పటికే జిల్లా మెడికల్ హాస్పిటల్ పనులు ప్రారంభం అయినాయి కోర్టు స్థల పరిశీలన పూర్తయింది. జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా ఎస్పీ ఆఫీసు కావలసిన విధంగా అన్ని రూపుదిద్దుకున్నాయి జిల్లా కేంద్రంగా బాపట్ల అన్ని నియోజకవర్గాలకి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా ఉంటుంది. గోల్డెన్ బీచ్ బాపట్లకు పర్యాటక ప్రాంతంగా ఒక వరం. సరికొత్త వివాదాలకు తెర లేపకుండా అందరికీ ఆమోదయోగంగా కొనసాగుతున్న బాపట్ల జిల్లా కేంద్రం బాపట్లను కొనసాగిద్దాం కొనసాగుతున్న జిల్లా కేంద్రాల నిర్మాణానికి సహకరిద్దాం అభివృద్ధికి అండగా ఉందాం. నిత్య కృషివలుడు,పట్టు వదలని విక్రమార్కుడు, తనకున్న పలుకుబడితో చక్రం తిప్పే మా బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ బాపట్ల జిల్లా కేంద్రాన్ని ఎక్కడికి కదలనివ్వరని ఆశాభావం వ్యక్తం చేస్తూ మందపాటి ఆంద్రేయ, తెలుగుదేశం పార్టీ నాయకులు, బాపట్ల.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# పంద్రాగస్టు కవాతు సాధన ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

## కవాతు రిహార్సల్ సుందరంగా నిర్వహించారు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్ట్ 14:**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పోలీస్ కవాతు మరింత సుందరంగా నిర్వహించాలి వేడుకలను వీక్షించడానికి విచ్చేసే ప్రజలకు, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలి జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ కవాతు రిహార్సల్‌ను సుందరంగా నిర్వహించారని, స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కవాతును మరింత సుందరంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ కవాతు బృందానికి తెలిపారు. గురువారం బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియం వద్ద జరిగిన పంద్రాగస్టు కవాతు సాధన ప్రక్రియను జిల్లా ఎస్పీ పరిశీలించారు. కవాతు నిర్వహణ, ఆడిటోరియంలో లోపల, వెలుపల తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా తీసుకోవలసిన చర్యల గురించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఏఆర్ డీఎస్పీ పి.విజయసారధి పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించి పోలీస్ కవాతు సాధనను నిర్వహించారు. ముందుగా సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్‌ను పరిశీలించారు. పెరేడ్ నిర్వహించే పోలీస్ సిబ్బంది, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారీ వర్షాల దృష్ట్యా ఎటువంటి ఆటంకాలు కలగకుండా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంను వేదికగా ఖరారు చేసినట్లు తెలిపారు. పోలీస్ కవాతు సాధన సుందరంగా నిర్వహించారని కొనియాడారు. కవాతు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ వ్యక్తిగత క్రమశిక్షణ పాటిస్తూ, ఐక్యతతో మరింత సుందరంగా పంద్రాగస్టు కవాతును నిర్వహించాలని సూచించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసే అతిథులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం కలిగి తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. శకటాలు వరుస క్రమంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, ఆడిటోరియం లోపల, వెలుపల ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి.విజయసారధి, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ ఆర్.రాంబాబు, ఆర్.ఐలు షేక్.మౌలుద్దీన్, టి.శ్రీకాంత్, కవాతు సిబ్బంది పాల్గొన్నారు.

## పులివెందులలోప్రజాస్వామ్యం గెలిచింది

రాచకొండ లక్ష్మయ్య





పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు .14

ఈరోజు పులివెందుల ప్రజలకు స్వాతంత్రం వచ్చిన రోజు గత 30 సంవత్సరాలుగా పులివెందులలో ఏ ఎన్నికల్లో అయినా వైయస్ కుటుంబం, ప్రజలు ఓటు వేయనికుండా, పోటీ చేసే అభ్యర్థుల్ని భయభ్రాంతులకు గురిచేసి, వారిని ఎన్నికల్లో పోటీ చేయనీకుండా, రిగ్గింగ్ చేస్తూ ఒంటరిగా గెలుస్తూ వస్తుంది, అలాంటి పులివెందులలో ఈ సారి కూటమి ప్రభుత్వం అవలంబించిన ప్రజాస్వామ్య చర్యలు వల్ల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు, ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారు అందులో భాగంగా ఈ రోజు ( 14 - 8- 2025 ) ప్రకటించిన కడప జిల్లా పులివెందుల మరియు ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ వైసిపి పార్టీకు డిపాజిట్ కూడా దక్కనీయకుండా ఘనవిజయం సాధించింది, పులివెందల ప్రజలు ఈ ఎన్నికలతో గత 14 నెలల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లోని కూటమి పాలనకి మద్దతుగా నిలిచారు.

పులివెందుల మరియు ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిందని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య జడ్పిటిసి సభ్యులకు అయినా మా రెడ్డి లతా రెడ్డి కి ఒంటిమిట్ట జడ్పీటీసీ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలపడం జరిగింది 30 సంవత్సరాలకి పులివెందుల స్వాతంత్రం వచ్చిన రోజు అని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

# ప్రజాగ్రహం పెల్లుబికితే డిపాజిట్లు గల్లంతేనని జగన్‌కు తెలిసొచ్చింది

**ఉప ఎన్నికల ఫలితాలతో జగన్ కు నిద్రలేని రాత్రుళ్లు..పులివెందుల ప్రజలకు నిత్యసంబరాలు : ప్రత్తిపాటి**

**వైఎస్ కుటుంబం 4 దశాబ్దాలుగా పులివెందులలో నడిపించిన రాజారెడ్డి రాజ్యాంగానికి నేటి ఎన్నికల ఫలితాలతో శుభం కార్డు పడింది : ప్రత్తిపాటి**

**ధర్మం.. న్యాయం.. ప్రజాభిమానం.. చంద్రబాబు పక్షాన ఉన్నాయని గ్రహించలేని మానసిక స్థితిలో జగన్ ఉన్నాడు. : ఎమ్మెల్యే ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 14:**

చిలకలూరిపేట : పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థుల్ని గెలిపించి, అరాచకశక్తుల ఆటకట్టించిన అక్కడి ప్రజానీకానికి ధన్యవాదాలు. జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలతో జగన్ కు ఇకనుంచి నిద్రలేని రాత్రుళ్లు... పులివెందుల ప్రజలకు నిత్య సంబరాలు. 4 దశాబ్దాలుగా తన కుటుంబ ఏలుబడిలో ఉన్న పులివెందుల గడ్డ.. తన కబంధ హస్తాల నుంచి జారిపోవడంపై జగన్ రగలిపోతున్నాడు. ఉపఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరగలేదని గొంతుచించుకునే ముందు... తన హాయాంలో జరిగిన ప్రతి ఎన్నికపై జగన్ ఒక్కసారి ఆత్మావలోకనం చేసుకోవాలి. ఏదో సామెత చెప్పినట్టు తాను చేస్తే సంసారం..ఇతరులు చేస్తే వ్యభిచారమన్నట్టు మాట్లాడినంత మాత్రాన జగన్..వైసీపీనేతలు గత ఐదేళ్లలో చేసిన దారుణాలు మరుగునపడిపోవు. 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛగా తన ఓటు తాను వేసుకున్నానన్న తన నియోజకవర్గ ఓటర్ మనోగతంపై జగన్ ఏం సమాధానం చెబుతాడు? 4 దశాబ్దాలుగా జగన్ ఆయన కుటుంబం సాగించిన రాజారెడ్డి రాజ్యాంగానికి నేటి ఎన్నికల ఫలితాలతో శుభంకార్డు పడింది ప్రజలు తలుచుకుంటే తనను రోడ్డుమీదకు చేర్చగలరని, ప్రజాగ్రహం పెల్లుబికితే డిపాజిట్లు గల్లంతవుతాయని జగన్ ఇప్పటికైనా గ్రహించాలి. వైఎస్ కుటుంబం 4 దశాబ్దాలుగా పులివెందులలో రక్తపుటేరుల్లో నడిపించిన రాజారెడ్డి రాజ్యాంగానికి నేటి ఎన్నికల ఫలితంతో శుభం కార్డు పడింది. జగన్ బానిసత్వంలో మగ్గిపోతున్న ప్రజానీకానికి కూటమిప్రభుత్వ సమర్థపాలనలో బానిససంకెళ్ల నుంచి విముక్తి లభించి, స్వేచ్ఛా వాయువులు లభించాయి. తాను నియమించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిబంధనల ప్రకారం నిర్భయంగా పనిచేస్తే తనకు పీడకలలే మిగులుతాయని జగన్ కు బోధపడింది. తన తప్పు తెలుసుకోకుండా జగన్ న్యాయస్థానాల్ని ఆశ్రయించినా..దేవస్థానాల చుట్టూ తిరిగినా ఫలితం శూన్యం. ధర్మం.. న్యాయం.. ప్రజాభిమానం.. చంద్రబాబు పక్షాన ఉన్నాయని గ్రహించలేని మూర్ఖపు స్థితిలో జగన్ ఉన్నాడు. నియంత్రత్వ పోకడలు, రాక్షస నైజాన్ని వీడకపోతే చివరకు తన పార్టీలో తానొక్కడినే మిగులుతానని జగన్ ఎంతత్వరగా తెలుసుకుంటే అంత మంచిది. చంద్రబాబును కృష్ణారామా అనుకోమన్న వ్యక్తి నేటి ఫలితాలతో.. అయ్యోరామా..ఏమిటీ ఖర్మ అని ప్యాలెస్ లో తలబాదుకుంటున్నాడు. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు.



# బాపట్ల కేంద్రంగా నే బాపట్ల జిల్లా కొనసాగాలి

**విన్నకోట సత్య ప్రసాద్ సీనియర్ న్యాయవాది**

**బాపట్ల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 14**

బాపట్ల కేంద్రం గా నే బాపట్ల జిల్లా కొనసాగాలి. ఈ విషయం లో ఎటువంటి పునరాలోచన కు ప్రభుత్వం కానీ, జిల్లా ల పునర్విభజన పై ఏర్పాటు అయిన మంత్రులు కమిటీ కానీ అవకాశం ఇవ్వ కూడదు. బాపట్ల లో ఉన్న అన్ని వివిధ సంస్థలు, అసోసియేషన్‌లు, విద్యావంతులు, మేధావులు, రాజకీయ పార్టీ లు కలిసి మంత్రులు కమిటీ కి జిల్లా కేంద్రం కొనసాగించాల్సిన అవసరం గురించి రిప్రెసెంట్ చెయాలి. ఇందులో మా న్యాయవాద మిత్రబృందం ముందు ఉంటుంది. జిల్లా కేంద్రం గా బాపట్లనే కొనసాగుతుంది అని, అందుకు అన్ని విధాలా కృషి చేస్తాం అని సత్య ప్రసాద్ అన్నారు. ఇదే విషయాన్ని బాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు బాపట్ల శాసన సభ్యులు బాపట్ల ప్రజలకి హామీ ఇవ్వాలి అని కోరుచున్నాము. విన్నకోట సత్య ప్రసాద్ సీనియర్ న్యాయవాది, బాపట్ల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు, బాపట్ల.

# సేవలందించాలి

## - పేదలకు అండగా నిలవాలి

**ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 14**

కర్లపాలెం:విపత్కర పరిస్థితుల్లో కాలవకట్లపై, ఉండడానికి కూడా సరైన నివాసాలు లేని గిరిజన కుటుంబాలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు అందించి పేదవారి ఆకలి తీర్చిన వారు అయ్యారని కర్లపాలెం మండల ఇంచార్జ్ ఎంపీడీవో అయినంపూడి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామంలోని లంక కాల్వ కట్ట పై నివసిస్తున్న గిరిజనులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఎడతెరిని వర్షాలకు పనులు లేక ఇబ్బంది పడుతున్న యానాదులకు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారన్నారు. వర్షాలతో ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు తమ వంతు సహకారం అందించడం, అభినందనీయమని ,అదేవిధంగా మరి కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు నిరుపేదలు ఉండే ప్రాంతాల్లో బాధితులకు సహాయం అందించాలని ఆయన కోరారు ఆపదలో ఉన్న వారి ఆదుకునే లక్ష్యంతో ఫ్రెండ్స్ అందరి సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, విన్నకోట శ్రీనివాసరావు, మద్దిబోయిన గోపి,బండి శ్రీనివాసరావు,యలవల శ్రీనివాసరావు,తన్నీరు గోపి,నందిపాటి శ్రీరామ్ సునీల్, బండ్రెడ్డి అంకమ్మరావు, కే రవి, కృష్ణారెడ్డి, భీమా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు?

**అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు**

**బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 14**

మనం ఈరోజు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం. ఈ స్వాతంత్ర్యం కోసం ఆనాడు కోట్లాది మంది ప్రజలు కుల, మత వర్గలు తేడా లేకుండా భారతీయులుగా మాత్రమే నిలిచిపోరాడారు. వారి స్ఫూర్తితో మనం కూడా దేశం కోసం, రాష్ట్రం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ అభివృద్ధి పథంలో దేశాన్ని ముందుకు తీసుకువెళుతున్న ప్రభుత్వాలు ఇప్పుడు మనకు ఉన్నాయని ఈ పునర్నిర్మాణ కార్యక్రమంలో అందరం భాగస్వాములయ్యి పనిచేద్దామని, ఈ స్వాతంత్ర్య దినోత్సవం మీ అందరి జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.. బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులకు జిల్లా అధికారులకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయత భావాన్ని మేల్కొల్పేలా "హర్ ఘర్ తిరంగా " ర్యాలీ నిర్వహించిన అధికారులు, విద్యార్థులు, రాజకీయ నాయకులు

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 14**

మండల కేంద్రమైన కారంపూడిలో ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, రాజకీయ నాయకులు 300 అడుగుల పొడవు గల జాతీయ జెండాతో వీధులలో కారంపూడి మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఘంటా శ్రీనివాసరెడ్డి, పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు ప్రజలలో దేశభక్తితో కూడిన జాతీయతా భావం ఏర్పడాలని, దేశ సమైక్యత, సమగ్రతలకు కృషి చేయాలని అన్నారు. ఈ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన విధంగా ప్రతి ఒక్కరూ తమ తమ ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం స్వాతంత్ర ఉద్యమంలో దాదాపుగా లక్ష యాభై వేల మంది చనిపోయినట్లుగా బ్రిటిష్ వారు లెక్క రాసుకున్నారని, దేశం కోసం ప్రాణాలర్పించిన మన దేశ నాయకులు పౌరులను చూసి ఆశ్చర్యానికి



గురైనట్లు బ్రిటిష్ వారే రాసి పెట్టుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ ముందుగానే స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ వారు, మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# మురికిపేటతో పాటు నగరంలోని ఇతర లోతట్టు ప్రాంతాల్ల ప్రజలకు తక్షణ సహాయము

## -కమిషనర్ పులి శ్రీనివాసులు









**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.14**

భారీ వర్షాల వలన రోడ్, మేజర్ డ్రైన్ కి లో లెవల్ ల్లో ఉన్న గుంటూరు నగరంలోని చుట్టగుంట మురికిపేటలో షుమారు 50 ఇళ్లల్లోకి నీరు వెళ్లిందని, ఆయా ప్రాంతంలో కల్వర్ట్, అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణం చేయడం ద్వారా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఉదయం నుండే మురికిపేటలో పర్యటించి, వర్షం నీరు నిలిచిన గృహాల నివాసితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని జిఎంసి నుండి అండగా ఉంటామని తక్షణం త్రాగునీటి సరఫరా, భోజనం అందించి, సదరు ప్రాంతంలో డ్రైన్ ఆక్రమణల తొలగింపును స్వీయ పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చుట్టగుంట మురికిపేటలోని 120 ఇళ్లకుగాను 50 ఇళ్లు వర్ష ప్రభావిత ముంపుకు గురయ్యాయన్నారు. ఆయా నివాసితులు పునరావాస కేంద్రాలకు వెళ్లడానికి ఇష్టపడని కారణంగా వారికి మధ్యాహ్నం, రాత్రికి భోజనం అందిస్తామని తెలిపారు. వర్షం అధికంగా కురవడం వలన డ్రైన్ ఓవర్ ఫ్లో జరిగి లో లెవల్ ల్లో ఉన్న మురికిపేటలోకి వర్షం నీరు వెళ్ళిందన్నారు. ఇప్పటికే మురికిపేటలో అంతర్గత రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో అవుట్ ఫాల్ డ్రైన్, చిలకలూరిపేట రోడ్ వైపు ప్రధాన కల్వర్ట్ నిర్మాణం చేపట్టి శాశ్వత ప్రాతిపదికన మురుగు నీరు కాలనీలోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గత ఏడాది కాలం నుండి డ్రైన్లలో పూడిక తీత, ఆక్రమణల తొలగింపు ద్వారా నగరంలో వర్షం వలన పెద్ద ఎత్తున నష్టం కలగలేదని, ఆక్రమణల తొలగింపు నిరంతర ప్రక్రియగా చేపడతామన్నారు. మురికిపేటతో పాటు నగరంలోని ఇతర లోతట్టు ప్రాంతాల్లో కూడా ప్రజలకు అవసరమైన ఆహారం, త్రాగునీరు అందించేందుకు స్థానిక కార్పొరేటర్లు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారని, నగర ప్రజలు ఏ సమస్య ఉన్న జిఎంసి కాల్ సెంటర్ 0863 2345103 కి కాల్ చేస్తే సత్వరమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన ఆక్రమణల తొలగింపు, వర్షం నీరు బెయిల్ అవుట్ మురికిపేటకు నల్లపాడు పరిసర ప్రాంతం నుండి కూడా భారీగా వర్షం నీరు రావడంతో పాటు డ్రైన్ పై ఆక్రమణల వలన కూడా స్థానిక నివాసాల్లోకి నేరు రావడం గమనించిన కమిషనర్ యుద్ధ ప్రాతిపదికన ఉదయం 8 గంటల నుండి 7 జేసిబీలు, ట్రాక్టర్లతో ఆక్రమణల తొలగింపు చేపట్టడం జరిగింది. వర్షం నీటిని డ్రైన్ లోకి మళ్లించడంతో పాటు ఆయిల్ ఇంజిన్ల ద్వారా బెయిల్ అవుట్ చేయడం, ఇసుక బస్తాలు వేసి కాలనీలోకి నీరు వెళ్లకుండా తక్షణ చర్యలు తీసుకున్నారు. పర్యటనలో ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, డిసిపి సూరజ్ కుమార్, ఇంచార్జి ఎంహెచ్ఓ రామారావు ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికే ప్రథమ ప్రాధాన్యం..

## పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయండి

## ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం -ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 14**



పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేలా అద్భుత ప్రణాళికలు అమలు చేస్తున్నామని, అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో డ్వామా, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ... వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. నాణ్యత పనుల్లో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. 2014ఁ 19 సంవత్సరం మధ్యలో చేసిన పనుల పెండింగ్ బిల్లులను సత్వరమే మంజూరు చేసేలా చొరవ చూపాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు బాటలు వేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పక్కా ప్రణాళికతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి వేగరం చేస్తున్నారన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు డ్రైన్లు మంచినీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారుల ఆదేశించారు.కూటమి ప్రభుత్వం ఏడాదిలో అద్భుత పాలన సాగించిందని, పులివెందుల ప్రజల సైతం కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. పులివెందుల ప్రజలు 30 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యాన్ని చూశారన్నారు. కూటమి ప్రభుత్వానికి పులివెందుల ప్రజలు అపూర్వం మద్దతు తెలిపారన్నారు. కూటమి అభ్యర్థులకు మద్దతు పలికిన పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. జగన్ పాలనలో దౌర్జన్యం అరాచకం విధ్వంసం రాజ్యమేలుతుందని... చంద్రన్న పాలనలో అభివృద్ధి సంక్షేమం పరుగులు తీస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నిటిని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మి, పంచాయతీరాజ్ డి ఈ ఆదినారాయణ ఆర్డబ్ల్యూఎస్ డి ఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.


## లంక గ్రామాలకు పొంచి ఉన్న వరద-రైతులు అప్రమత్తంగా ఉండాలి -ఏవో బ్రహ్మారెడ్డి



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 14:**

కృష్ణా నది పరివాహక లంక గ్రామాలకు వరద ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రైతుల అప్రమత్తంగా ఉండాలని భట్టిప్రోలు మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి గురువారం విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుండి 5 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు విడుదల అయిన సందర్భంగా, ఆసమాచారం నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మండల పరిధిలోని పెదపులివర్రు-చింత మోటు గ్రామాల మధ్య ఉన్న చిన రేవు చప్టాను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ వరద నీరు బాగా రావటం వల్ల రెండు గ్రామాల మధ్య చప్ట పై రాకపోకలు నిలిచి పోయాయన్నారు. ప్రస్తుతానికి పంటలు ఏమీ ప్రభావితం కాలేదన్నారు.ముంపు ప్రభావిత గ్రామాల రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పంట పొలాల నుండి నీరు బయటకు పోయే విధంగా దారులు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి తో పాటు విస్తరణ అధికారులు కారంకి లక్ష్మీ ప్రసన్న,వి.బుష్,టి. అఖిల,విహెచ్ ఏ గోపిరాజు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జల సంద్రంలో గన్నవరం..





**గన్నవరం పెన్ పవర్, ఆగస్ట్ 14:**

గత రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగాగన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలు నీట మునిగి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పంట పొలాలు నీట మునిగి పోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. రోడ్డు,వాగులు వంకలు, పొంగి పొర్లుతున్నాయి.ఉంగుటూరు-ఉయ్యూరు,ధ్వరాకా తిరుమల-ఉయ్యూరు రహదారులు జల దిగ్బంధం అయ్యాయి.లంకపల్లి-ఉయ్యూరు మార్గమధ్యంలో ఉన్న బుడమేరు కాలువ వంతెన పై నీటి ప్రవాహం ఉధృతంగా రావడంతో రాకపోకలు స్తంభించాయ్.బుధవారం తెల్లవారుజామున గుడివాడ-నందమూరు మార్గ మధ్యంలో ఒక తాటి చెట్టు కుప్పకూలి ఒక ఆటో పై పడటంతో అటో డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యాడు,ప్రమాదం జరిగిన సమయంలో ఆటోలో ప్రయాణికులు ఎవ్వరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.క్షతగాత్రుడిని ఉయ్యూరు లో ఆసుపత్రికి తరలించారు.నందమూరు-లంకపల్లి రహదారుల మధ్యలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు, పోలీసులు చర్యలు చేపట్టారు.

# కష్టాల్లో ఉన్న ప్రజలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలి -బాపట్ల ఆర్డిఓ గ్లోరియా

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 14**

బాపట్ల:విపత్తులు వచ్చిన సమయంలో కష్టాల్లో ఉన్న నిరుపేదలను ప్రతి ఒక్కరూ ఆదుకునేందుకు ముందుకు రావాలని ఆర్డిఓ గ్లోరియా పిలుపునిచ్చారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని మూడో వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో గిరిజన కుటుంబాలకు ఆర్డీవో గ్లోరియా, తహసిల్దార్ షలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి చేతుల మీదగా ఆహార పొట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్నేహితులందరూ కలిసి పేదలను ఆదుకోవడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులలో ఏటువంటి పనులు చేసుకోలేని పేదలకు ఆహార పొట్లాలు అందించి వారి ఆకలి తీరుస్తున్నారన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్



సభ్యులను అభినందిస్తున్నామన్నారు. తహసిల్దార్ షలీమా మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు చేదుడుగా నిలుస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలతో పేదలకు అండగా నిలుస్తున్న స్నేహితులను అభినందిస్తున్నామని, తమ చేతుల మీదుగా పేదలకు ఆహార పొట్లాలు అందించడం సంతోషంగా ఉందన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు మద్దిబోయిన గోపి, భీమా కోటేశ్వరరావు, విన్నకోట శ్రీనివాసరావు, బండి శ్రీనివాసరావు, యాలవల శ్రీనివాసరావు, తన్నీరు గోపి,షేక్ సుభాని, సిహెచ్ వెంకటేశ్వరరావు, బండ్రెడ్డి అంకమ్మరావు, శ్రీనివాసరావు, కే రవి,తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులకు స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయం బాపట్ల జిల్లా డిఎంహెచ్ఓ విజయమ్మ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్ట్ 14**

బాపట్ల పట్టణ బేతనీ కాలనీలో 130 మంది కుష్టు వ్యాధిగ్రస్తులకు ఏపీ స్టేట్ లెప్ర సొసైటీ వారి సహకారంతో దోమతెరలను బాపట్ల జిల్లా లెప్రసీ మరియు టీబీ, హెచ్ఐవి అధికారి గారైన మహమ్మద్ సాదిక్ గారితో కలిసి పంపిణీ చేశారు. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా మందులు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపి ఉన్నారు. ఈ కార్యక్రమంలో లెప్రా సొసైటీ ప్రతినిధి నాగరాజు డిపిఎంఓలు యు వి సుబ్బరాజు, డి శ్రీనివాసరావు, సచివాలయం ఏఎన్ఎం శ్రీదేవి ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ముందస్తు సహాయక చర్యలు

**-తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు**






**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 13**

భట్టిప్రోలు మండల పరిధిలో ని పెదలంక, పెసరలంక, చింతమోటు గ్రామాలకు వరద ముంపు పొంచి ఉన్న నేపథ్యంలో మండల రెవెన్యూ అధికారి మండల రెవెన్యూ అధికారి మేకా శ్రీనివాసరావు తక్షణ సహాయక చర్యలలో భాగంగా వరద బాధితులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు గురువారం పలు ప్రాంతాలను పరిశీలించడం జరిగింది.వరద బాధితుల పునరావాస కేంద్రాలుగా భట్టిప్రోలు విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు, టి.ఏం.రావు ఉన్నత పాఠశాల రెండిటిని గుర్తించడం జరిగింది. ముందస్తుగా పునరావాస కేంద్రాలకు కావలసిన విద్యుత్ దీపాలను,వంట సామాగ్రిని,జనరేటర్ కు కావలసిన ఇంధనమును ఏర్పాటు చేసుకోవడం జరిగిందని విలేకరుల సమావేశంలో తహ సిల్దార్ మేకా శ్రీనివాసరావు తెలిపారు.తహసిల్దార్ వెంట ఇన్చార్జి ఆర్ఐ పి శివరామకృష్ణ వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ అవార్డును మరియు భారత సేవా రత్న నేషనల్ అవార్డును అందుకున్న యన్నం సురేష్

**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 14**

భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన దళిత ఉద్యమకారుడు యన్నం సురేష్ గురువారం పలు అవార్డులను అందుకున్నాడు. హైదరాబాద్ కళాభారతి లో నీతి ఆయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే నిర్ధారించబడిన,మనం ఫౌండేషన్ వారు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకు ని కల్చరల్ ప్రోగ్రామ్స్ జి అవార్డు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యన్నం సురేష్ వివిధ రంగాలలో చేసిన సేవలను గుర్తించి ఈ సంస్థ వారు ఆయనకు "భారత సేవారత్న"నేషనల్ అవార్డు 2025, మరియు గౌరవ "డాక్టరేట్"అవార్డు 2025 అందించారు. యన్నం సురేష్ గత రెండు దశాబ్దాలుగా ఎస్ సి, ఎస్ టీ, బి సి,మైనార్టీల సమస్యలపై పోరాటాలు చేస్తూ మరియు వై.పి. రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ నేషనల్ వైస్ చైర్మన్ గాను, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గాను, గ్రామస్థాయి నుండి మహాసభ వరకు ఉన్న పలు పదవులను నిర్వహించి పలువురి మన్నన లను పొందారు.







# పులివెందుల ఫలితాలతో జగన్ రెడ్డి పతనం మొదలు -ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.14**

పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజాస్వామ్యాన్ని బతికించిన టీడీపీ. పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగటంతో, తన ఓటమిని ముందే పసిగట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసహనంతో చంద్రబాబును దూషిస్తూ మాట్లాడుతున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసారని, ఇప్పటికే తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసారని, ఇది ఎన్డీయే కూటమితోనే సాధ్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. చంద్రబాబు పై జగన్ రెడ్డి చేసిన మాటలు అసహనానికి, ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజల న్యాయమైన తీర్పును తట్టుకోలేని వ్యక్తి ఈ విధంగా విరుచుకుపడతాడని, ఇది వైసీపీ పతనానికి, ఆయన వ్యక్తిత్వానికి సంకేతమని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలను పక్కనబెట్టి, కక్షసాధింపు రాజకీయాలు, కేసులు పెట్టడం, ప్రతిపక్ష నేతలను జైలుకు పంపడం, అవినీతి కుంభకోణాలు, కుటుంబపరంగా విభేదాలు సృష్టించడం – ఇవన్నీ జగన్ పాలనలో జరిగిన ఘోరాలు అని గళ్ళా మాధవి తీవ్రంగా విమర్శించారు. "ప్రజలు



ఇక మిమ్మల్ని నమ్మి మోసపోరని, 2029లో కాకుండా, వచ్చే ఎన్నికలకే మీరు ప్రజల తీర్పుతో రాజకీయంగా కనుమరుగు అవ్వటం ఖాయమని" అంటూ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు.

# దేశ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి

**మద్దులూరి మహేంద్రనాథ్**





**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 14**

79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రతి ఒక్కరూ దేశ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని చీరాల టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అన్నారు. ముందస్తు స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన, దేశ స్ఫూర్తి, సమరయోధుల త్యాగఫలాలను వివరించారు. నేటి యువత భారత స్వతంత్ర చరిత్రను తప్పక తెలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య ఆర్డీవో చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్ రషీద్ అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు స్కూల్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిరంజీవి పుట్టినరోజుని సేవాతత్పరతా దినోత్సవంగా ప్రకటించాలి - ఆళ్ళ హరి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 14**

ప్రముఖ సినీ నటులు , కొణిదెల చిరంజీవి పుట్టినరోజైన ఆగష్టు 22 వ తారీఖుని సేవా తత్పరతా దినోత్సవంగా ప్రకటించాలని రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు, జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీనివాసరావుతోటలోని పీకలవాగు కట్ట మీద నివసిస్తున్న పేదలకు నిత్యావసర సరుకులు , బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ సినిమా నటుల అభిమానులంటే కేవలం జేజేలు కొట్టడానికో , కలెక్షన్ రికార్డ్ ల కోసమో కాకుండా వారిని సమాజ సేవ వైపు నడిపించిన ఘనత ప్రపంచ సినీ జగత్తులో ఒక్క చిరంజీవికి మాత్రమే దక్కుతుందన్నారు. గతంలో రక్తదానం చేయాలంటే ఎంతో భయపడేవారని , అలాంటి పరిస్థితుల్లో రక్తదానంపై ప్రజల్లో అవగాహన తీసుకురావటమే కాకుండా తన అభిమానుల్ని ప్రాణదాతలుగా చిరంజీవి మార్చారని కొనియాడారు. బ్లడ్ బ్యాంక్ , ఐ బ్యాంక్ లను నెలకొల్పడమే కాకుండా అవయవ దానంపై సైతం చిరంజీవి చేస్తున్న విస్తృత ప్రచారం సత్ఫలితాలనిస్తుందన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా , ఎలాంటి ఆపద కలిగినా మొదట స్పందించేది చిరంజీవి అభిమానులేనన్నారు. సినీ పరిశ్రమలోనూ , ప్రకృతి వైపరీత్యాలలోనూ , కరోనా వంటి మహమ్మారి ప్రాణాలు తీస్తున్న సమయంలోనూ చిరంజీవి, అయన అభిమానులు చేసిన , చేస్తున్న సేవల్ని పరిగణనలోకి తీసుకొని ఆగస్టు 22 వ తేదీన సేవాతత్పరతా దినోత్సవంగా ప్రకటించాలని ఆళ్ళ హరి కోరారు. కార్యక్రమంలో జనసేన నగర కార్యదర్శి షేక్ మెహబుబ్ బాషా , 22 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు చింతకాయల వెంకట సాయి , సయ్యద్ చాంద్ , నండూరి స్వామి , తేజ తదితరులు పాల్గొన్నారు.





# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 14**

చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాలతో గవిని వారి పాలెం పిట్టువారిపాలెం తోడవారిపాలెం కౌరవారిపాలెం పంచాయతీల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వేరుశెనగ పంట పొలాలను పరిశీలించిన వైఎస్ఆర్ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి వేరుశనగకు ఇంకా 20 రోజుల సమయం ఉండగా చేయాలలో నీరు నిలబడటం వలన కాయలు కుళ్ళిపోతాయి అనే భయంతో రైతులు చేలను పీకి వేస్తున్నారు ఎంతో కొంత వస్తుందని ఆశతో అలా చేస్తున్నారు ఒక్కో ఎకరానికి పెట్టుబడి 50,000 దాకా అయినది ఈ విధముగా జరుగుట వలన రైతులు చాలా నష్టపోయే పరిస్థితి వచ్చింది కనుక చాలా బాధాకరం రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి వ్యవసాయ అధికారులు ఆయా గ్రామాలలో పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారాన్ని రైతులకు అందించవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగ అధ్యక్షులు కావూరు రమణారెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పౌరసరఫరా శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ నరసరావుపేట రాక....

**జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి - నరసరావుపేట ఇంచార్జి సయ్యద్ జిలాని**

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 14**

నేడు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మన పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో పౌరసరఫరా శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పర్యటన ప్రభుత్వ లాంఛనాలతో జాతీయ జెండా ఆవిష్కరణ చేయును అని తెలిపిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి – నరసరావుపేట ఇంచార్జి సయ్యద్ జిలాని. జండా వందనం కార్యక్రమానికి పౌరస రఫరా శాఖ మంత్రివర్యులు నాదెండ్ల



మనోహర్ ఉదయం 7 గంటలకు నరసరావుపేటకు విచ్చేయుచున్న సందర్భంలో వారికి స్వాగతం పలుకుతూ సభా ప్రాంగణం వరకు ర్యాలీగా వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా సయ్యద్ జిలాని కోరారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలకు మరియు అభిమానులకు అందరూ ఉదయం 7 : 00 గంటలకు నరసరావుపేట జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చి అక్కడ నుండి ర్యాలీగా వెళ్లి పౌరసరఫరా శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కి స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రతి ఒక్క.

# నల్లపాడు ట్యాంక్ పునరుద్ధరణ - తాగునీటి వనరుగా అభివృద్ధికి రాష్ట్ర అనుమతి మంత్రి పెమ్మ సాని



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 14**

నగరాభివృద్ధికి వరుసగా సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వానికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. నల్లపాడు ట్యాంక్ (తెలగమాంబ చెరువు) పునరుద్ధరణ మరియు తాగునీటి వసతుల అభివృద్ధి కోసం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగింతపై అనుమతి మంజూరు చేసినందుకు ఆయన ఈ సందర్భంగా స్పందించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధి పట్ల తన కృతనిశ్చయాన్ని మరొకసారి చాటి చెప్పే విధంగా, ఈ నిర్ణయం ద్వారా స్థానికులకు శాశ్వత తాగునీటి సౌకర్యాలు కలుగుతాయని ఆయన అన్నారు. చెరువు పునరుద్ధరణతో భూగర్భ జలాల నిల్వలు మెరుగుపడి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, మైనర్ ఇరిగేషన్ శాఖ మరియు సంబంధిత అధికారుల సహకారంతో పనులు వేగవంతం చేసి, సమయానికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మొత్తం 79.47 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు, ప్రస్తుత సాగు అవసరాలు కొనసాగిస్తూ, చుట్టూ వాకింగ్ ట్రాక్ అలాగే పార్కు అభివృద్ధి కూడా చేపడుతాము. ప్రజలకు శాశ్వత తాగునీటి వనరుగా మారేలా ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. చెరువు అందాన్ని కాపాడుతూ, డీసిల్టింగ్ వంటి పనులు క్రమం తప్పకుండా చేపడతామని స్పష్టం చేశారు. ప్రజల కోసం, అభివృద్ధి కోసం ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటాం. ఈ అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చినందుకు ప్రతీ ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ శాంక్షన్‌కి సహకరించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, మరియు జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామనాయుడు కి, ఎమ్మెల్యే బి. రామాంజనేయులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రామన్నపేటలో డోర్ టు డోర్ ఫీవర్ సర్వే





**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 14**

వేటపాలెం మండలం రామన్నపేటలో డోర్ టు డోర్ ఫీవర్ సర్వే కార్యక్రమంలో డీఎంహెచ్వో విజయమ్మ పాల్గొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. జ్వరాలు ఉంటే వెంటనే పీహెచ్సీలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో రాజేష్ బాబు, డాక్టర్ స్వాతి కిరణ్, రామన్నపేట సెక్రటరీ చక్రవర్తి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు ఉన్నారు.

# అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీకి అనిల్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 14**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణంలో జరుగుతున్న అన్నదాత సుఖీభవ ర్యాలీకి రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో మండలంలోని కుంచేపల్లి గ్రామం నుండి గురువారం నాడు భారీగా టిడిపి శ్రేణులు తరలి వెళ్లారు. అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీకి తరలి వెళ్ళిన వారిలో పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి ఎల్లమంద, మాదాల వారి పాలెం సహకార సంఘం అధ్యక్షులు వై వెంకటేశ్వర రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మామిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, మండల టిడిపి యువ నాయకులు ఆవులూరి కోటప్ప నాయుడు, బత్తిన ఓబయ్య తదితరులు ఉన్నారు.

# వీల్ చైర్లు, ర్యాంపులు, మంచినీటి వసతి ఏర్పాటు చేయాలి

## నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా

**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 14**

వేటపాలెం మండలం ఎం.పీ.డీ.వో రాజేష్ బాబు కలిసి వేటపాలెం మండలంలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాలలో నడవలేని దివ్యాంగులు వచ్చినప్పుడు వారికోసం వీల్ చైర్లు, ర్యాంపులు, మంచినీటి వసతి ఏర్పాటు చేయాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా.

**వివరాలలోకి వెళితే..**

జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం దివ్యాంగులకు అవసరమైన ఉపయోగాలు కల్పించడం కోసం నిధులను ఏర్పాటు చేసింది ఆ నిధులను ఉపయోగించి దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించి వేటపాలెం మండలంలోని ప్రతి ఒక్క సచివాలయంలో నడవలేని దివ్యాంగుల కోసం వీల్ చైర్లు, ర్యాంపులు మరియు ఇతర సౌకర్యాలు కల్పించుటకు జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 నిధులను



ఏర్పాటు చేసింది. బాపట్ల జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ వారికి ఎక్కడెక్కడ ఎటువంటి సౌకర్యాలు కావాలో వాటికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని మరియు ఆర్థిక పరమైన అంశాలను తెలియపరిచినట్లు అయితే వారికి అవి అందజేయటానికి సిద్ధంగా ఉన్నారని తమరికి తెలియజేస్తున్నాము తమ కార్యాలయ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జదివ్యాంగులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే స్పందించి దివ్యాంగులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తానని ఎం.పీ.డీ.వో. హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి ఎస్. రమేష్, బాపట్ల జిల్లా అధ్యక్షులు ఇరుపని. వెంకటేశ్వర్లు, గుడిపాటి. రవితేజ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# ఈ నెల వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం -కమిటీ డైరెక్టర్లు వీరే






GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Agricultural Marketing Department – Agricultural Market Committees – Constitution of Agricultural Market Committee, Chilakaluripet, Palnadu District - Notification - Orders - Issued.

AGRICULTURE AND COOPERATION (MKTG-I) DEPARTMENT

G.O.Rt.No. Dated:12.08.2025.

Read the following:

1. The Director of Agricultural Marketing, AP., Guntur, e-file bearing No.AGC05-11021/153/2025-STATUTORYSEC-MRKT, dt:07.08.2025.
2. G.O.Ms.No.77, Back Ward Classes welfare (F) Department. Dt:27-09-2019.

***

ORDER:
The following notification shall be published in the next issue of the Andhra Pradesh Extraordinary Gazette:

NOTIFICATION

In exercise of the powers conferred under Section 6(1) read with sub-sections (1)(2)&(3) of Section 5 of Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966 (Act 16 of 1966), the Government of Andhra Pradesh hereby constitute the Agricultural Market Committee, Chilakaluripet, Palnadu District with the following members for a period of one year in relaxation of the norms issued vide G.O. 2nd read above:-

| Sl. No | Name and father name S/Sri/Smt. | Nominated as |
|---|---|---|
| 1. | Sri Prattipati Pulla Rao, Hon'ble MLA, Chilakaluripet | Honorary Chairman |
| 2. | Shaik Karimulla S/o Mahaboob Saheb | Chairman |
| 3. | Pilli Koteswara Rao, S/o Subba Rao | Vice Chairman |
| 4. | Jasthi Ravi, S/o Subba Rao | Member |
| 5. | Popuri Hanumantha Rao, S/o Venkateswarlu | Member |
| 6. | Amudala Leela Kishore S/o Rama Rao | Member |
| 7. | Chennam Setti Padma W/o Srinivasa Rao | Member |
| 8. | Nelluri Santhi Priya W/o Eswar Ranjith | Member |
| 9. | Gude Anjali W/o Srinivasa Rao | Member |
| 10. | Pallapu Sumalatha W/o Ankammaraju | Member |
| 11. | Anantha Veera Kumari W/o Samba Siva Rao | Member |
| 12. | Kurapati Malleswari W/o Shiva Sankar | Member |
| 13. | Manda Durga Bhavani W/o Ravindra Babu | Member |
| 14. | Mogili Venkata Narayana S/o Koteswara Rao | Member |
| 15. | Katru Srinivasa Rao S/o Kotaiah | Member |
| 16 | Shaik Abdul Nabhi S/o Abdul Miya | Member |
| 17. | President, PACS, Solasa, Edlapadu Mandal, Palnadu District | Member |
| 18. | Asst.Director of Agriculture, Narasaraopeta | Member |
| 19. | Chairperson, Chilakaluripet Municipality | Member |
| 20. | District Agri Trade and Marketing Officer, Palnadu District. | Member |

2. The Director of Agricultural Marketing, A.P, Guntur shall take further necessary action in the matter accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

B. RAJSEKHAR
EX-OFFICIO SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To:
The Commissioner of Printing, Stationery & Stores Purchase Department, A.P, Vijayawada with a request to publish in the Gazette notification.
The Director of Agricultural Marketing, A.P, Guntur.
The Agricultural Market Committee concerned – through Director of Agricultural Marketing, A.P, Guntur.
Copy to:
The District Collector, Palnadu District, Narasaraopet.

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 14**

చిలకలూరిపేట : వ్యవసాయ మార్కెట్‌కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఈ నెల 24వ తేదీన నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నారు. నూతన కమిటీ కి సంబంధించి ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు ఈ నెల 12వ తేదీ ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా షేక్ కరిముల్లా, ఉపాధ్యక్షుడుగా పిల్లి కోటితో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, గౌరవ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. డైరెక్టర్లుగా జాష్టి రవి, పోపూరి హనుమంతరావు, అముడాల లీలా కిషోర్, చెన్నంశెట్టి పద్మ, నెల్లూరి శాంతి ప్రియ, గూడె అంజలి,పల్లపు సుమలత, అనంత వీర కుమారి, కురపాటి మల్లేశ్వరి, మంద దుర్గా భవాని,మొగిలి వెంకట నారాయణ, కాట్రు శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్ నబిలు ప్రమాణస్వీకారం చేయనున్నారు. వీరు కాకుండా కమిటీలో ఎక్స్ అఫిషియో సభ్యులుగా యడ్లపాడు మండలం సొలస ప్రాథమిక పరపతి సంఘంమ అధ్యక్షుడు,నరసరావుపేటకు చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, మున్సిపల్ చైర్మన్, జిల్లా వ్యవసాయ వాణిజ్య అండ్ మార్కెటింగ్ అధికారి వ్యవహరించనున్నారు.

# అధిక వేగంతో వాహనం నడిపిన యువకులు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు

## - కనిగిరిలో వాహనాల ఓవర్ స్పీడ్ పై ప్రత్యేక డ్రైవ్



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 14**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలను నివారించే లక్ష్యంగా కనిగిరి పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కనిగిరి టౌన్ పరిధిలో అధిక వేగం (ఓవర్‌స్పీడ్)పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా, నిబంధనలకు విరుద్ధంగా అధిక వేగంతో వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేశారు. అనంతరం, గుర్తించబడిన వాహన డ్రైవర్లను, వారి తల్లిదండ్రులను కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈకౌన్సెలింగ్‌లో, అధిక వేగం వల్ల కలిగే ప్రమాదాలు, వాటి పర్యవసానాలు మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్ణీత వేగ పరిమితిని పాటించడం వల్ల ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చునని, తమ పిల్లలు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తున్నారా, లేదా అని తల్లిదండ్రులు పర్యవేక్షించాలని, వారికి తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా తోడ్పడిన వారవుతారన్నారు. ఈ డ్రైవ్ లో కనిగిరి సీఐ ఖాజావలీ, సర్కిల్ ఎస్సైలు మాధవరావు, శ్రీరామ్, కోటయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు

## - తొమ్మిది మందికి జైలుశిక్ష



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జులై 14**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. అన్ని పోలీసు స్టేషన్ ల పరిధిలో బ్రీతింగ్ ఎనలైజర్‌తో పరీక్షలు చేసి డ్రంకన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారు. డ్రంకన్ డ్రైవింగ్ టెస్ట్ లలో పట్టుబడిన వారిని గురువారం న్యాయస్థానం ముందు హాజరు పరచగా, వారికి న్యాయమూర్తి జైలు శిక్ష విధించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై కుటుంబాలను శోక సంద్రంలోకి వెళ్ళనివ్వవద్దన్నారు. మద్యం సేవించ కుండా వాహనాలు నడిపిన యెడల ప్రమాదాల నుండి మీరు సురక్షితంగా ఉండడమే గాక, మీ తోటి వారిని సైతం రక్షించ గలిగిన వారవుతారన్నారు. అలాగే జిల్లాలోని జాతీయ, రాష్ట్రీయ రహదారుల్లో మద్యం మత్తులో జరిగే ప్రమాదాలను నివారించేందుకు పోలీస్ అధికారులు ముమ్మర డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు ప్రతిరోజు నిర్వహిస్తున్నామని, మద్యం తాగి వాహనం నడపకూడదని, పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపరచి జరిమానా, జైలు శిక్ష విధించేలా చేస్తామని హెచ్చరించారు.

# చిరుత దాడిలో గాయపడిన చిన్నారికి మానవతా దృక్పథంతో సహాయం చేసిన ప్రకాశం పోలీసులు





**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 14**

మండలం లో చిన్నారుట్ల గిరిజన గూడెంలో మంగళవారం రాత్రి ఇంటి బయట నిద్రిస్తున్న కుడుముల అంజమ్మ (తండ్రి అంజయ్య) అనే మూడు సంవత్సరాల పాపపై చిరుతపులి దాడి చేసింది. పాపను నోటితో పట్టుకొని తీసుకుపోతుండగా, తండ్రి అంజయ్య చూసి గట్టిగా అరవడంతో చిరుతపులి పాపను వదిలి సమీపంలోని చెట్ల పొదల్లోకి వెళ్ళింది. ఈ ఘటనకు స్పందించిన గ్రామ పెద్ద మంతన్న గారు వెంటనే డిఎఫ్ఓ గారితో మాట్లాడి, బాలికకు తక్షణ వైద్యం సహాయం అందించేందుకు సుండిపెంట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. తదుపరి, సంఘటన వివరాలు తెలుసుకున్న దోర్నాల ఎస్.ఐ వి. మహేష్ మరియు వారి సిబ్బంది బాధిత చిన్నారిని మెరుగైన వైద్యం కోసం దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యం కోసం స్వయంగా సహాయం చేయడంతో పాటు, చిన్నారికి ఆర్థిక సాయం అందించి, వారికి పండ్లను ఇచ్చి పరామర్శించడం జరిగింది. చిరుతపులి దాడిలో గాయపడిన చిన్నారి పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. గ్రామస్థులు, పోలీసులు, వైద్య సిబ్బంది అందరూ కలిసి చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.